క్లుప్తంగా

విద్యాభివృద్ధికి సీఎం జగన్ కృషి



విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేసిన సర్పంచ్ కరియన్న, వైస్ ఎంపీపీ మూర్తి

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని సర్పంచ్ కరియన్న, వైస్ ఎంపీపీ మూర్తి తెలిపారు. శుక్రవారం హరేసముద్రం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ విద్యారంగానికి పెద్దపీట వేశారన్నారు. నాడు–నేడు ద్వారా పాఠశాల రూపురేఖలు మార్చివేశారన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు. హెచ్‌ఎం సునీత, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ కేశవులుకు జాతీయ అవార్డు



ఐఏపీ సోషల్ చాంపియన్ అవార్డును అందుకుంటున్న డాక్టర్ కే.కేశవులు

హిందూపురం టౌన్: జాతీయ చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య ఆధ్వర్యంలో ఏటా అందించే ఐఏపీ సోషల్ చాంపియన్ అవార్డును పట్టణానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యుడు, హిందూపురం జిల్లా ప్రభుత్వాస్పత్రి విశ్రాంత మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కే.కేశవులు అందుకున్నారు. కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో 24 నుంచి 28 వరకూ జరుగుతున్న అఖిల భారత చిన్న పిల్లల వైద్యుల జాతీయ సదస్సులో పాల్గొని శుక్రవారం అవార్డును అందుకున్నారు. అలాగే నేషనల్ బెస్ట్ జిల్లా బ్రాంచ్ అవార్డుకు సత్యసాయి జిల్లా చిన్నపిల్లల వైద్యుల సమాఖ్య ఎంపిక కాగా, డాక్టర్ కేశవులు అవార్డును అందుకున్నారు.

ప్రతిభావంతులకు బహుమతుల పంపిణీ



బహుమతులు అందుకున్న విద్యార్థులు

అమరాపురం: మండల స్థాయి విద్యా వైజ్ఞానిక సదస్సులో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఎంపీపీ ఈరన్న, ఎంఈఓ రాఘవులు ఆధ్వర్యంలో బహుమతులను పంపిణీ చేశారు. స్థానిక బీఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ పద్మావతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు రాఘవులు, వెంకటరమణనాయక్, సర్పంచ్ హనుమక్క, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

శుద్ధ జల ప్లాంట్ ప్రారంభం



బూదిలి ఉన్నత పాఠశాలలో ప్లాంట్ ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

గోరంట్ల: బూదిలి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల సౌకర్యార్థం 10 వతరగతి 1991–92 బ్యాచ్ విద్యార్థులు శుద్ధ జల ప్లాంట్ ఏర్పాటు చేశారు. శుక్రవారం శుద్ధిజల ప్లాంట్ ను ప్రధానోపాధ్యయుడు జనార్దనరెడ్డితో కలిసి పాఠశాలలో పూర్వ విద్యార్థులు రాఘవేంద్రరెడ్డి, పురుషోత్తంరెడ్డి తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామాంజనేయులు, ఎంపీటీసీ సభ్యులు ఈడిగ మంజునాథ, ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా దొడగాటమ్మ, కరియమ్మకు పూజలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం: హలుకూరు పొలిమేరలో దొడగాటమ్మ కరియమ్మ దేవతలకు భక్తులు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఉత్సవాలను పురస్కరించుకుని ఉదయం దేవతలకు అర్చకులు శాంతి, వాస్తు, గణపతి హోమాలను చేపట్టారు. ఈ సందర్భంగా హలుకూరు, చిట్నడకు, కాచికుంట, ఉదుగూరు గ్రామాలకు చెందిన భక్తులు తెచ్చిన వివిధ పూలతో అర్చకులు అమ్మవార్లను అలంకరించి మహా మంగళహారతి ఇచ్చారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



హిందూపురంలో జెండా వందనం చేస్తున్న అసెంబ్లీ , పార్లమెంట్ సమన్వయకర్తలు టీఎన్ దీపిక, శాంతమ్మ



అగళి మండలం హళ్లికేర పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప



పెనుకొండలో జెండా ఎగుర వేస్తున్న సబ్ కలెక్టర్ అపూర్వ భరత్



పెనుకొండ కోర్టు ఆవరణలో జెండా ఎగుర వేస్తున్న న్యాయమూర్తి శంకరరావు



చిలమత్తూరు: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, అధికారులు

- ఘనంగా గణతంత్ర వేడుకలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

హిందూపురం: స్వాతంత్య్ర సమరయోధుల అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి దోహదపడాలని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక, పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ సాంకేతిక యుగంలో సమర్థత నైపుణ్యాలు పెంచుకుంటూ ప్రగతి పూర్వక అభ్యుదయ జగత్తులోకి ప్రయాణిస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలు సగర్వంగా జరుపుకుంటున్న భారతీయులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు షాజియా, మల్లికార్జున, రోషన్, నాగేంద్రమ్మ, మార్కెట్‌యార్డు సభ్యుడు ఫరూక్, జిల్లాయువజన కన్వీనర్ లోకేష్, కోఆప్షన్ సభ్యురాలు కాంతమ్మ, మైనార్టీ కన్వీనర్లు షాజహాన్, మహిళా విభాగ కన్వీనర్ భాను, నాయకులు మురళి, జయరాం తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రమోద్‌కుమార్ అధ్యక్షతన గణతంత్ర వేడుకలు నిర్వహించా. నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ దీపిక, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ హాజరై పతాక ఆవిష్కరణ చేసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు నివాసంలో..

హిందూపురం టౌన్: స్థానిక నానెప్పనగర్‌లోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు నివాసంలో ఆయన మనవళ్లు ఆదినారాయణరావు, ప్రభాకర్‌రావు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక గాంధీ సర్కిల్‌లో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద గణతంత్ర వేడుకలు చేపట్టారు.

చిలమత్తూరు: మండలంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, ఎంపీడీఓ నరేష్‌కృష్ణ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగరాజు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ గంగాధర్, వివిధ శాఖల కార్యాలయాల వద్ద అధికారులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పావగడ: భారత దేశాన్ని ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలబెట్టాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్ వి వెంకటేశ్ విద్యార్థులకు సూచించారు. స్థానిక స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 75 వ గణ తంత్ర దినోత్సవం లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు పొంది దేశ అభివృద్ధికి సహకరించాలన్నారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ లో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. తహసీల్దార్ వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పీహెచ్‌సీలు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల్లో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హసీనా సుల్తానా జాతీయ జెండాను ఎగరవేశారు. పాఠశాలల్లో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, కార్యదర్శులు, ప్రిన్సిపాళ్లు, హెచ్‌ఎంలు, డాక్టర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు అందజేశారు.

అగళి : మండలవ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. హళ్లికేర ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రేణుక, వైస్ ఎంపీపీ గాయంత్రి, తహసీల్దారు జామనుల్లా ఖాన్, ఎంపీడీఓ రవిప్రసాద్, ఎస్‌ఐ లావణ్య, ఎంఈఓ–2 చంద్రశేఖర్‌నాయుడు, మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, సర్పంచ్ ముద్దరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరాపురం: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మునిస్వామి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమేష్‌బాబు, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ పద్మావతి, మోడల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ ఓబళపతి, సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు చిక్కన్న, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ.వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నాయక్, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ రాఘవయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. అమరాపురం, గౌడనకుంట ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల చిత్ర పటాలతో ఊరేగింపు నిర్వహించారు. జాతీయ జెండాతో విద్యార్థులు ఇచ్చిన పిరమిడ్ ప్రదర్శన ఆకట్టుకుంది.

గోరంట్ల: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ప్రమీల, స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ సుబ్బరాయుడు , పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రొద్దం: మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్, అన్ని గ్రామ సచివాలయాలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సింగిల్ విండో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనంతచారి, ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఈఓఆర్డీ కేశవరెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, ఎస్‌ఐ వలిబాషా, సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, అన్ని గ్రామల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గుడిబండ: మండలవ్యాప్తంగా శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యాక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యాక్రమాల్లో ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ భూతరాజు, ఎంపీడీఓ రామారావు పాల్గొన్నారు.

రొళ్ల: రొళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు, ఎంపీపీ కవిత, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ ఆజాద్, తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మీ, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్‌ఐ మధురామచంద్రడు, సింగిల్ విండో కార్యాలయం ఆవరణలో అధ్యక్షుడు మోతిరాంనాయక్, కేజీబీవీలో ఎస్‌ఓ మున్వార్‌జాన్, గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రిన్సిపాల్ మైలారప్ప జాతీయ జెండాను ఎగురవేశారు. రొళ్లలో గ్రామ పుర వీధుల్లో విద్యార్థులు జాతీయజెండాతో ర్యాలీ చేపట్టారు.

పెనుకొండ: పట్టణంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ అపూర్వభరత్ జెండా ఎగురవేశారు. స్థానిక కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శంకరయ్య జెండా ఎగుర వేశారు. డీఎస్పీ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం ఇతర అన్ని ప్రభుత్వ, ప్రభుత్వతర కార్యాలయాల్లో జెండా ఎగుర వేశారు.

పరిగి: మండలంలోని 75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ సౌజన్య భారతి, ఎంపీడీఓ సరస్వతి, అధికారులు పాల్గొన్నారు.

సోమందేపల్లి: మండల వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గంగమ్మ, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గంగాదేవి జెండా ఆవిష్కరించారు.

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు,మావటూరు,రాంపురం శెట్టిపల్లి,అడదాకులపల్లి,నాగళూరు గ్రామాల్లో అధికారులు, నాయకులు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.



పావగడలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెంకటేశ్



మడకశిర తహసీల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల దృశ్యం



హిందూపురం: కల్లూరు సుబ్బారావు నివాసంలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



అమరాపురంలో జాతీయ జెండాతో విన్యాసం చేస్తున్న విద్యార్థులు



లేపాక్షి: 2,050 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తాం

పెనుకొండ/రూరల్: నగర పంచాయతీ పరిధిలోని 1,2,3 వార్డుల్లోని ఇస్లాపురం, వెంకటరెడ్డిపల్లి, తిమ్మాపురం గ్రామాల్లో మంత్రి ఉషశ్రీచరణ్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్‌బీ శీనా, కౌన్సిలర్ అంజలి, శ్రీరాములు, రేపటి గణేష్, నాగరత్న, నాయుడు, వ్యాపారి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ మురళి, కౌన్సిలర్ సుధాకరరెడ్డి, డాక్టర్ ఖలిద్ ఇళ్లకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. నాయకులు ఆంజనేయులు, గోపాల్, శేషాద్రి, వెంకటేష్, టీసీ శ్రీనివాసులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి స్థానికంగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణాలు,డ్రైనేజీ సమస్యలపై పలువురు విన్నవించగా, త్వరలోనే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకూ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రతి కార్యకార్తా సమష్టిగా పార్టీబలోపేతానికి కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ఉమర్ ఫరూఖ్, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, ఎంపీపీ గీత, ఏజీపీ భాస్కరరెడ్డి, కౌన్సిలర్లు రఘునాథ్ రెడ్డి, భాస్కర్‌నాయక్, శేషాద్రి, సద్దాం, టౌన్ కన్వీనర్ నరసింహులు, నాయకులు రంగా రెడ్డి, మిస్త్రీ ఆంజనేయులు, డీలర్ సోము, రామ్మోహన్‌రెడ్డి, బోయబాబు, యాసిన్, శ్రీరాములు, వెంకటరాముడు, వెంకటేసులు సచివాలయ కన్వీనర్లు నాగరాజు, షెక్షావలి, వరలక్ష్మి, బాలా తదితరులు పాల్గొన్నారు.



ఇస్లాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుల ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీచరణ్

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దాం

రొళ్ల: రానున్న ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దామని నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని గుడిబండ రోడ్డులో జెడ్పీటీసీ స్వగృహంలో జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మడకశిరలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేద్దామన్నారు. జెడ్పీటీసీ అనంతరాజు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. రొళ్లగొల్లహట్టి చెందిన టీడీపీ కార్యకర్త ముద్దారెడ్డి శుక్రవారం సాయంత్రం ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి నియోజకవర్గం సమన్వయర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప, జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పార్టీ కండువాను వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అంతకు ముందు రొళ్లతో పాటు ఎం.రాయాపురం, బీజీ హళ్లి, మల్లినమడుగు తదితర పంచాయతీల్లో పర్యటించి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప పాల్గొన్నారు.



టీడీపీ మద్దతుదారుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఈరలక్కప్ప, జెడ్పీటీసీ అనంతరాజు

నేడు మంత్రి ఉషశ్రీ పర్యటన

పెనుకొండ రూరల్: మండలంలోని నాగళూరు, అడదాకులపల్లి, గోనిపేట,రాంపుం పంచాయతీల్లోని గ్రామాల్లో మంత్రి, పెనుకొండ నియోజకవర్గం సమన్వయ కర్త ఉషశ్రీ చరణ్ శనివారం ఉదయం పర్యటించనున్నారు.

విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలి

పెనుకొండ: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకుటేనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాలలో వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వేదిన నాయకులు వెంకటేసులు, రవికుమార్, నరసింహులు, రామాంజనేయులు, లక్ష్మీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

28న మూర్ఛవ్యాధి చికిత్స శిబిరం

పెనుకొండ: పట్టణంలోని ఘనగిరి హైస్కూల్ ఆవరణలో జేవీవీ ఆధ్వర్యంలో మూర్ఛవ్యాధికి చికిత్స శిబిరం ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు జేవీవీ నాయకులు హరి, ఇమ్రాన్, నబీసాబ్ తదితరులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ డాక్టర్లు శివన్న, నిలేఖ్య రామమూర్తి వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రధానోపాధ్యాయులు ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డుపై హర్షం

హిందూపురం: హిందూపురం వాసి, ఎస్‌డీజీఎస్ కళాశాల పూర్వవిద్యార్థి ఎంకే శ్రీధర్ పద్మశ్రీ అవార్డు రావడం చాలా సంతోషకరమని అధ్యాపక బృందం, మిత్రబృందం, ఆర్యవైశ్యులకు గర్వకారణమని పలువురు కొనియాడారు. ప్రస్తుతం ఆయన బెంగళూరులో చాణ్యక యూనివర్శిటీ చాన్స్‌లర్‌గా పనిచేస్తున్నారని ఆయన సహచరులు తెలిపారు.

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

హిందూపురం: ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని కాంక్షించేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త బి.శాంతమ్మ అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను కలిసి రానున్న ఎన్నికల్లో సహకరించాలని కోరారు. అలాగే పట్టణంలోని ఆజాద్ నగర్ 26వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా ఆహ్వానం మేరకు ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా ముస్లిం మతపెద్దలు, నాయకులను కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించి తనకు పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ముస్లింల అభ్యున్నతి సాధ్యమన్నారు. మాజీ ముతవల్లి పీఎస్ కలీముల్లా, పీఎస్ హారూన్, పీఎస్ సమీవుల్లా, చాందు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు లోకేష్ , నాయకులు సాదిక్, అస్లం, అమీర్, ఆసిఫ్, ఇలియాజ్, నాసిర్, గౌస్, ఇమ్రాన్ ఖాన్, రహీం,దస్తగిరి, మతపెద్దలు, మైనార్టీ యువకులు పాల్గొన్నారు.



ముస్లిం మత పెద్దలు, నాయకులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయకర్త శాంతమ్మ

వైఎస్సార్‌సీపీని ఆదరించండి

గోరంట్ల: రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్ కాంగ్రెస్ నాయకుడు చరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మండలంలోని గడ్డంతండా పంచాయతీ పరిధిలోని కల్లితండా, గడ్డంతండా, కొత్తపల్లితండా, కొమ్మలతండాలో పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి ఆత్మీయపలకరింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన గ్రామాల్లో ప్రతి గడపకూ పేదల సంక్షేమ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు పాలే జయరాంనాయక్, సర్పంచ్ వాసునాయక్ ఎంపీటీసీ ఓబుళరెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఫక్రుద్దీన్‌సాహెబ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, పార్టీ మాజీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు గంపల వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఆర్.వెంకటరెడ్డి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి, స్థానిక నాయకులు, సుబ్బారెడ్డి, శివారెడ్డి, మురళీనాయక్, తిప్పానాయక్, శంకరనాయక్, శీనానాయక్, వసంతనాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



గడ్డంతండాలో ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చరణ్‌రెడ్డి తదితరులు

రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

లేపాక్షి: మండలంలోని పూలే ఏపీ గురుకుల పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాల 35వ వార్షికోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు.

సంక్షిప్త సమాచారం

జ్ఞానదీపం సేవా సంస్థ ప్రారంభం

అమరాపురం: మండల కేంద్రంలో శుక్రవారం జ్ఞానదీపం సేవా సంస్థను ఆ సంఘం అధ్యక్షుడు రమేష్, వ్యవస్థాపకులు విశ్వనింగన్న ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రతిభ ఉన్న నిరుపేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. అలాగే విద్యార్థుల్లో దాగి వున్న నైపుణ్యాన్ని గుర్తించి వారికి కావాల్సిన రంగాల్లో శిక్షణ ఇచ్చి ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ శిక్షణ తరగతులకు మండలంలో 30 మందిని ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకుడు జగన్నాథ్, హెచ్‌ఎం.రఘు, సంస్థ సభ్యులు రంజిత్, వీరేష్, మంజునాథ, పవిత్ర, కుమార్, ఈరక్యాతప్ప, వరలక్ష్మి, జుంజేష్ తదితరులు పాల్గొన్నారు.

హోమియో వైద్యంతో ఆరోగ్యం

పెనుకొండ: హోమియో వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైద్యులు క్రిష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బ్రహ్మకుమారీస్ ఓంశాంతి ఆశ్రమ నిర్వాహకులు ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

హిందూపురం: వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రంలో పలువురు మున్సిపల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి. ఇందులో భాగంగా హిందూపురం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌ను జమ్మలమడుగుకు బదిలీ చేశారు. ఇక్కడకు ఇంకా ఎవరినీ నియమించలేదు.

పర్యాటకుడికి గాయాలు

పెనుకొండ: పట్టణం సమీపంలో కొండపై నుంచి ద్విచక్ర వాహనంపై నుంచి పడి ఓ పర్యాటకుడికి గాయాలయ్యాయి. వివరాలు..బెంగళూరు నుంచి యువతీ, యువకులు ద్విచక్ర వాహనాలపై పర్యాటక ప్రదేశాలను చూసేందుకు వచ్చారు. ఓ పర్యాటకుడు ద్విచక్ర వాహనంపై వేగంగా వస్తూ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. తోటి స్నేహితులు హుటాహుటిన బెంగళూరుకు తీసుకెళ్లినట్లు సమాచారం.

కారు ఢీకొని తాపీమేస్త్రీ మృతి

మడకశిరరూరల్: గోవిందాపురం గ్రామ సమీపంలోని రోడ్డులో శుక్రవారం సాయంత్రం ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొట్టడంతో తాపీమేస్త్రీ మృతి చెందాడు. వివరాలు.. బేగార్లపల్లి గ్రామానికి చెందిన ఉగ్రనరసింహప్ప (48) గోవిందాపురంలో పని ముగించుకుని కూలీలు రత్నమ్మ, మూర్తితో కలిసి బైక్‌పై బయలుదేరారు. మడకశిరకు వెళ్లడానికి రోడ్డులోకి వస్తుండగా అటు వైపు నుంచి వస్తున్న కర్ణాటక ప్రాంతంలోని గొల్లహట్టి గ్రామానికి చెందిన కారు బైక్‌ను ఢీకొట్టింది. ఉగ్రనరసింహప్ప, కూలీ రత్నమ్మ రోడ్డుపై రక్త గాయాలతో పడిపోయారు. వెంటనే 108 వాహనంలో వారిని మడకశిర ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి ఉగ్రనరసింహప్ప మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

అమరాపురం: చిట్నడకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శుక్రవారం విద్యుదాఘాతంతో తీవ్ర గాయపడ్డాడు. వివరాలు.. గ్రామానికి చెందిన మంజునాథ తోటలో విద్యుత్ తీగను సరిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడిని స్థానికులు 108లో మడకశిర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు బెంగళూరుకు తీసుకెళ్లారు.